# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

1969 TO 2029 ECHO OF HIS CALL SINCE 1950

India's National Spiritual Newspaper

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXXI YEAR OF OUR LORD JESUS CHRIST, 2026 APRIL No. 05


## THE HOLY BIBLE

Please memorize this portion

కీర్తనలు 148:7-14

7. భూమిమీదనున్న మకరములారా, అగాధజలములారా, యెహోవాను స్తుతించుడి

8. అగ్ని వడగండ్లారా, హిమమా, ఆవిరీ, ఆయన ఆజ్ఞను నెరవేర్చు తుపానా,

9. పర్వతములారా, సమస్తమైన గుట్టలారా, ఫలవృక్షములారా, సమస్తమైన దేవదారు వృక్షములారా,

10. మృగములారా, పశువులారా, నేలను ప్రాకు జీవులారా, రెక్కలతో ఎగురు పక్షులారా,

11. భూరాజులారా, సమస్త ప్రజలారా, భూమిమీదనున్న అధిపతులారా, సమస్త న్యాయాధిపతులారా, యెహోవాను స్తుతించుడి.

12. యౌవనులు కన్యలు వృద్ధులు బాలురు

13. అందరును యెహోవా నామమును స్తుతించుదురుగాక ఆయన నామము మహోన్నతమైన నామము ఆయన ప్రభావము భూమ్యాకాశములకు పైగా నున్నది.

14. ఆయన తన ప్రజలకు ఒక శృంగమును హెచ్చించియున్నాడు అది ఆయన భక్తులందరికిని ఆయన చెంతచేరిన జనులగు ఇశ్రాయేలీయులకును ప్రఖ్యాతికరముగానున్నది యెహోవాను స్తుతించుడి.

# తన నిశ్శబ్దము ద్వారా దేవుడు నీ కొరకు పనిచేయుచున్నాడు!

GOD IS WORKING FOR YOU THROUGH HIS SILENCE!

సహోదరి. ఏంజలిన్



ప్రతిధ్వనించుపిలుపు విస్తరించబడిన కుటుంబ సభ్యులందరికీ మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు యొక్క పునరుత్థాన నామములో శుభములు. ప్రభువు నాతో ఏమి మాట్లాడుచున్నాడో మరియు నా స్వంత జీవితములో ఏ విధముగా వ్యవహరించుచున్నాడో మీతో పంచుకొనుట అనునది నాకు ఎంతో గొప్ప సంతోషమును ఎప్పటికిని తీసుకొని వస్తుంది. నేను వ్రాయునది విశ్వాసమందు మీరు ముందుకు వెళ్లుటకు మీకు ప్రోత్సాహము కలిగిస్తుందనేది నా నిరీక్షణ మరియు ప్రార్థనయై యున్నది. మీరు ఏ స్థితిలో ఉన్నప్పటికీ-నాకు చేయగలిగిన దేవుడు దానిని మీకు కూడ ఖచ్చితముగా చేయును. ఈ మాటలతో, ఒకరిని ఒకరు ప్రోత్సహించుకుందాము మరియు విజయముగాను ముందుకు నడుద్దాము!

### ఆయన తిరిగిలేపబడ్డాడు!

ఆయన తిరిగిలేపబడ్డాడు!- ఎంతటి శక్తివంతమైన ప్రకటన! మా క్రైస్తవ విశ్వాసము యొక్క పునాదియై ఇది ఉన్నది. పునరుత్థానుడైన క్రీస్తు శక్తిని ధ్యానించుచుండగా,

తరువాయి భాగము 3వ పేజీలో




## ప్రతిధ్వనించు పిలుపు

క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!

ప్రతిరోజు 2 నిమిషముల వర్తమానము

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారిచేత ఇంగ్లీషు, హిందీ, తమిళము మరియు తెలుగునందు

మరియు

తమిళము మరియు ఇంగ్లీషు వర్తమానము మరియు ప్రార్థన

ఆదివారము ఉదయము 8:30 నిమిషములకు మరియు సాయంకాలము 6 గంటలకు

★ దయచేసి సబ్‌స్క్రైబ్ చేయండి మరియు షేర్ చేయండి ★

# ECHO OF HIS CALL - (Marching towards 60th year)

## from your dearly beloved brother...





**ఆయన ఆత్మ ఇశ్రాయేలీయులకు కలిగిన దురవస్థను చూచి సహింపలేకపోయెను. - న్యాయాధిపతులు 10:16.**

ప్రియమైన స్నేహితులారా,

మన దేవుడు దయాళుడు, మరియు ఆయన నిరంతరము జీవించును. మీ ద్వారా నూతన కార్యమును చేయు ఉద్దేశములో, ఆయన నిన్ను తన మార్గములలో నడిపించును. జీవిత మార్గములో మీరు తొట్రిల్లినప్పుడు, నిన్ను ఎత్తికొని మరియు స్థిరపరచుటకు తన చేతిని ఆయన చాపును. బాధాకరమైన అనుభవములద్వారా మీరు వెళ్లిన విషయమును ఆయన జ్ఞాపకము చేసుకొన్నప్పుడు, ఆయన హృదయము మీ పట్ల కనికరముతో కదలిపోయినది. కాబట్టి, ధైర్యము తెచ్చుకొనుము - మీ విడుదల దినములు సమీపించుచున్నవి.

> ఇశ్రాయేలీయులు యెహోవా సన్నిధిని మరల దుష్ప్రవర్తనులైరి. వారు యెహోవాను విసర్జించి ఆయన సేవ మానివేసి, బయలులు అష్తారోతులు అను పేరుగల దేవతలను మోయాబీయుల దేవతలను అమ్మోనీయుల దేవతలను ఫిలిష్తీయుల దేవతలను పూజించుచువచ్చిరి.
>
> న్యాయాధిపతులు 10:6.

ఏలయనగా ఇశ్రాయేలీయులు దేవుని నుండి త్రోవ తప్పిపోయారు మరియు ఇతర దేవతలను సేవించారు. ప్రభువు వారినుండి వెనుదిరిగాడు. దాని ఫలితముగా, వారు తీవ్రముగా శత్రువులచేత అణగద్రొక్కబడ్డారు. అయితే వారి పాపమును వారు గుర్తించినప్పుడు మరియు హృదయపూర్వకముగా ఆయన వైపునకు తిరిగినప్పుడు, ప్రభువు వారి పట్ల కనికరించి వారిని విడుదలచేశాడు. దేశము మరొకసారి విజయమును మరియు సమాధానమును అనుభవించినది.

> మరియు అమ్మోనీయులు యూదా దేశస్థులతోను బెన్యామీనీయులతోను ఎఫ్రాయిమీయులతోను యుద్ధముచేయుటకు యొర్దానును దాటిరి గనుక ఇశ్రాయేలీయులకు మిక్కిలి శ్రమ కలిగెను అప్పుడు ఇశ్రాయేలీయులు - మేము నీ సన్నిధిని పాపముచేసియున్నాము, మా దేవుని విడిచి బయలులను పూజించి యున్నామని యెహోవాకు మొఱ్ఱపెట్టారు.
>
> న్యాయాధిపతులు 10:9-10

ఇశ్రాయేలీయుల మొఱ్ఱను విని, ప్రభువు కనికరముతో వారిని అణచువారి చేతినుండి విడిపించెను.

> యెహోవాను సేవింపవలెనని తమ మధ్యనుండి అన్యదేవతలను తొలగింపగా, ఆయన ఆత్మ ఇశ్రాయేలీయులకు కలిగిన దురవస్థను చూచి సహింపలేకపోయెను.
>
> న్యాయాధిపతులు 10:16

మీరు మీ బాధను ఒంటరిగా సహించడము లేదు, మీరు అనుభవించు బాధలో ఆయన పాలుపంపులు పంచుకొంటాడు. మీ ఇబ్బందుల యొక్క లోతును ఎవరు పూర్తిగా అర్థముచేసుకొనలేరు. అయితే దేవుడు సంపూర్ణముగా అర్థము చేసుకుంటాడు. అధైర్యపడవద్దు. బలవంతులైయుండుడి మరియు ధైర్యముగా ఉండుడి. ప్రభువు మీ కొరకు అసాధారణమైన కార్యమును చేయును.

### మా మిషన్ విధానము

అది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయైయి ఉన్నది.

HON. EDITOR-IN-CHIEF
Rev. Dr. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.
EX MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.
GENERAL MANAGER
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.
ADMINISTRATION
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)
EDITORIAL BOARD
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Rev. Dr. K.R. Rajasekaran
Rev. Dr. William Robert, Ph.D., DD, D.Lit.

EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858 95661 31858
E.MAIL
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in
WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.org
YOUTUBE CHANNEL
Echo of His Call

Our Ministries: ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) ▢ BIBLECOR - Postal Courses (3 languages) ▢ YouTube Ministry ▢ Online Courses ▢ Theological Correspondence Courses (2 languages) ▢ Church Planting ▢ Nehemiah Bible Colleges ▢ Gospel Printing Press ▢ Great Commission Partners ▢ St. Paul's Matriculation School ▢ Crusades ▢ Community Development

దేవుని కృపచేత, వెహెమ్యా బైబిల్ కళాశాలల పరిచర్యలు చక్కగా నిరంతరము పనిచేయుచున్నాయి, మరియు ఆయన నిజమైన నమ్మకత్వము మరియు నడిపింపు కొరకు మేము కృతజ్ఞతతో నిలిచియున్నాము.



సీనియర్ పాస్టర్ శ్రీకుమార్‌తో నెహెమ్యా బైబిల్ కళాశాల విద్యార్థులు
(పూర్వపు విద్యార్థులు)

మా కళాశాల Nations Association For Theological Accreditation (NATA) నుండి గుర్తింపును పొందుకున్నదని తెలియజేయుటకు మేము ఎంతగానో సంతోషించుచున్నాము. ఈ గణనీయమైన విజయము మన విద్యా ప్రమాణాలను బలోపేతము చేయడములోను, మన పరిచర్య ప్రభావాన్ని విస్తరించడములోను ఒక ముఖ్యమైన ముందడుగును సూచిస్తుంది.

అదనముగా, ఈ అకాడమిక్ సంవత్సరములో, మేము బ్యాచులర్ ఆఫ్ థియాలజీ (B.Th) కార్యక్రమమును ప్రారంభము చేశాము. ఈ నూతన కోర్సును బైబిల్ సంబంధమైన హితబోధ జ్ఞానముతో విద్యార్థులను అత్యంత ప్రభావముతో తీర్చిదిద్దుటకు మరియు ఆచరణాత్మకమైన పరిచర్య శిక్షణకొరకు రూపుదిద్దాము.



మహాబలిపురమువద్ద మా నెహెమ్యా బైబిల్ కళాశాల విద్యార్థుల యొక్క ప్రత్యేక రిట్రీట్

జనవరి 24న మహాబలిపురమువద్ద ప్రత్యేక విద్యార్థుల రిట్రీట్‌ను మేము నిర్వహించాము. ఆత్మీయముగా బలపరచే ఈ సమావేశమున, సమూయేలు అహరోను క్రీస్తుతో సాన్నిహిత్యము అను ముఖ్యాంశముమీద దేవుని వాక్యాన్ని పంచుకున్నాడు. ఈ తరగతులు విద్యార్థులను ఎంతగానో బలపరచాయి, మరియు మా విద్యార్థులు అర్థవంతమైన సహవాసముద్వారా, ఉత్తేజపరచే ఆరాధన ద్వారా మరియు క్రీస్తుయేసుమీద కేంద్రీకరించబడిన క్రైస్తవాభివృద్ధి కలుగజేయు వాక్యము ద్వారా ప్రోత్సహించబడ్డారు మరియు ఆత్మసంబంధమైన క్షేమమునుపొందుకున్నారు.

బైబిల్ కళాశాల పరిచర్యల కొరకు మీ నిరంతర ప్రార్థనలను మేము దీనమనస్సుతో కోరుకొనుచున్నాము. అత్యధిక సంఖ్యలో నూతన విద్యార్థులు ఈ అకాడమిక్ సంవత్సరములో ప్రవేశించునట్లు ప్రభువు ఆశీర్వదించునట్లు మరియు నిరంతరము తన మహిమార్థమై దేవుడు ఈ సంస్థను ఉపయోగించుకొనునట్లు మమ్ములను మీప్రార్థనలలో ఎత్తిపట్టుకొనుడి.

క్రీస్తుయేసునందు, మీ సేవకుడు,

పాస్టర్. యస్, శ్యామ్ సెల్వ రాజ్,

E.mail : sam@echoofhiscall.org

## గమనిక

మా మొబైల్ నంబర్లను మీ మొబైల్ నందు సేవ్ చేసుకొనుము (+91) 98410 71858, (+91) 98412 71858

- సంపాదకుడు

### 1వ పేజీ తరువాయి భాగము

మీరు నిరంతరము చదువుచుండగా ఆయన మీరున్న పరిస్థితులలోనే మీతో మాట్లాడునుగాక.

శుభశుక్రవారము మరియు పునరుత్థానపు పండుగ వేల సంవత్సరముల క్రితమే ప్రవచించబడ్డాయి-వాస్తవమునకు, జగత్తు పునాది వేయబడకమునుపే. మానవ చరిత్రలో ఒక గొప్ప సంఘటనగా ఇది నిలిచిపోయినది. చారిత్రాత్మకముగా, శాస్త్రీయముగా మరియు ఆత్మీయముగా, ఇది ప్రపంచవ్యాప్తముగా ప్రజల హృదయాలను ఆకర్షిస్తుంది.

పునరుత్థాన వృత్తాంతము తరముగా మూడు రోజులుగా విభజించబడి ఉంటుంది:




## అత్యంత ప్రాముఖ్యమైన గమనిక!

భవిష్యత్తులో ప్రతిధ్వనించు పిలుపు తపాలా పంపకములో అనివార్యమైన అంతరాయములు కలుగవచ్చును. ఎటువంటి అంతరాయము కలుగకుండ ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను నిరంతరము పొందుకొనుటకు మీరు కోరుకున్నట్లయితే, దయచేసి మీ పేరు, చిరునామా, ఈ-మెయిల్ మరియు వాట్సాప్ నంబర్ అను మొదలగువాటిని ఉత్తరము, ఈ- మెయిల్, ఫోన్ కాల్ లేక యస్ యమ్ యస్ లేక వాట్సాప్ వర్తమానము ద్వారా వెంటనే పంపించుము.

మీ సహకారము మీకు చక్కగా సేవచేయుటానికి సహాయపడుతుంది!

మా చిరునామా :

ప్రతిధ్వనించు పిలుపు
10, మహమ్మద్ అబ్దుల్లా రెండవ వీధి, చేపాక్, చెన్నై- 600 005, ఇండియా
సెల్: ( + 91) 98412 71858/ 98410 71858 E.mail: sam@echoofhiscall.org

శుభ శుక్రవారము, నిశ్శబ్ద శనివారము, మరియు పునరుత్థాన ఆదివారము.

మనము శుభశుక్రవారమును గురించి అధికముగా మాట్లాడుదుము మరియు పునరుత్థాన ఆదివారమున ఆనందింతుము. అయితే నిశ్శబ్ద శనివారమును గురించిన విషయము ఏమిటి? నేను దానిని నిశ్శబ్ద అని పిలుస్తాను ఎలయనగా లేఖనము ఆ రోజును గురించి చాలా తక్కువగా తెలియజేస్తుంది. నాటకీయముగా ఏమి సమోదు చేయబడలేదు. అది నిశ్శబ్దముగా ఉన్నది, అది నిర్జనముగా ఉన్నది. దృశ్యమైన కార్యము ఏమియులేదు.

ఆరోజు యేసుక్రీస్తు సిలువమీద ఇంకా వ్రేలాడుచున్నట్లుగా అనేకులు ఊహించుదురు-శిష్యులకు ఒక బాధాకరమైన జ్ఞాపకము:

విఫలమైన వాగ్దానముల బాధ
శిక్ష మరియు అవమానము యొక్క స్థలము
ఓటమి మరియు వైఫల్యము యొక్క చిత్రము
తిరిగిరాని స్థితి

శుభ శుక్రవారము మనలను విచ్ఛిన్నము చేస్తుంది. పునరుత్థానపు ఆదివారము మనలను లేవనెత్తుంది. అయితే నిశ్శబ్ద శనివారము మనలను రూపిస్తుంది.

ఏమి సంభవించనట్లు కనిపించని రోజు-అయినప్పటికీ సమస్తమును సంభవించుచున్నది. దేవుడు ఏమియు చెప్పని దినము- అయినప్పటికీ ఆయన ప్రణాళిక బయలుపరచుచున్నది. నిర్జనముగా ఉన్నట్లు ప్రపంచము చూచు దినము- అయితే పరలోకము కదలికను చూచును.

## 1.మనకు అర్థము కాని దినము శనివారము

మూడు దినముల తరువాత నేను తిరిగి లేస్తాను అని యేసు చెప్పినప్పటికీ మార్కు 8:31, శుక్రవారము నాటి ఆఘాతము వాగ్దానాన్ని ముంచివేసినది.

శనివార దినము:

- దేవుడు మౌనముగా ఉండినట్లు భావించిన దినము
- ప్రార్థనలకు జవాబు రానట్లు అగుపించే దినము
- విశ్వాసము పెళుసుగా అనిపించిన దినము.

శిష్యులు తీవ్రముగా కుంగిపోయారు. యేసు చనిపోయారు. వారి కలలు, నిరీక్షణలు మరియు విశ్వాసము చెదిరిపోయాయి. ఆయనతో కూడ సమాధిచేయబడ్డాయి. ఇది వారి యజమానియొక్క స్థితియైతే, వారి పరిస్థితి ఎలా ఉంటుంది. ఆ శనివారము ఉదయము బాధ, శ్రమ, భయము మరియు తికమకతో నిండిపోయినది. విచ్ఛిన్నమై మరియు భయపడి, వారు తలుపులు వేసుకొని దాక్కున్నారు.

మనలో అనేకులు మన స్వంత శనివారములలో నివసించుచున్నారు - లోకమునుండి దూరముగా మనకుగా మనము దాగుకొనియున్నాము.

ఈ వర్తమానము మీ కొరకు!

యేసు తలుపులు వేసుకొన్న వారి గదిలోనికి ప్రవేశించారు మరియు వారితో ఒక మాటను పలికారు. సమాధానము కలుగునుగాక. మీ నిశ్శబ్ద శనివారము మీద అది దేవుని ప్రవచనాత్మకమైన పదముగా ఉండాలని నేను ప్రార్థించుచున్నాను- సమాధానము కలుగునుగాక.

...ఆదివారము సాయంకాలమున శిష్యులు యూదులకు భయపడి, తాము కూడియున్న యింటి తలుపులు మూసికొనియుండగా యేసు వచ్చి మధ్యను నిలిచి-మీకు సమాధానము కలుగునుగాక అని వారితో చెప్పెను. యోహాను 20:19.



మీకు సమాధానము కలుగునుగాక అని యేసు చెప్పెను.

దేవుని నుండి యోసేపు కలలను పొందుకున్నాడు, అయినప్పటికీ అగాధములో పడవేయబడటమును చూశాడు మరియు చివరికి చెరసాలలో వేయబడ్డాడు. స్వరము ఏమియు లేదు. వివరణ ఏమియు లేదు. స్పష్టత ఏమియు లేదు. అయితే దేవుడు తన ఉద్దేశము కొరకు అనగా అతని ఒక ఉన్నత స్థానములో ఉంచుటకు సంఘటనల వెనుక ఉండి పనిచేయుచుండెను.



నిశ్శబ్దము తరువాత ఆశ్చర్యకార్యము సంభవించినది

ఎఱ్ఱసముద్రము ముందు ఇశ్రాయేలీయులు నిలిచినప్పుడు-ఫరో వారి వెనుక మరియు రెండు వైపుల పర్వతములు-భయము మరియు సందేహము ముంచెత్తాయి. దేవుడు నిశ్శబ్దముగా ఉన్నట్లుగా కనిపించాడు. అయినప్పటికీ ఆ నిశ్శబ్దములో, ఆయన ఆశ్చర్యకార్యమును సిద్ధపరచుచుండెను. (నిర్గమకాండము 14:13-14).

శనివారము మనకు జ్ఞాపకము చేయునదేమనగా నిశ్శబ్దము అంటే పరిత్యాగము కాదు.

## 2. దేవుడు అంధకారమందు తన లోతైన పనిని చేయును!

మనము ఏమి చూడని పరిస్థితిలో దేవుడు తరచుగా అత్యంత శక్తివంతమైన కార్యమును చేయును.



దేవుని యొక్క సృష్టి

ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను. భూమి నిరాకారముగాను శూన్యముగాను ఉండెను, చీకటి అగాధజలము పైన కమ్మియుండెను, దేవుని ఆత్మ జలములపైన అల్లాడుచుండెను. ఆదికాండము 1:1,2.

చీకటి సమస్తమును కప్పివేసినది, అయితే దేవుని ఆత్మ ఇంకను అల్లాడుచుండెను. ఆయన పనిచేయుచుండెను-కనిపించనప్పటికి.

మీ ప్రార్థనలకు జవాబు రాలేదని అనిపించినప్పుడు....

మీ పురోగతి ఆలస్యం అయినప్పుడు....

మీ హృదయము ఎదురుచూచుచున్నప్పుడు...

తరువాయి భాగము 6వ పేజిలో

GREAT COMMISSION PARTNERS

ECHO OF HIS CALL MINISTRIES SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు



భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుటకు (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుటకు (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## ఏప్రిల్ 19 2026 నుండి 2026 మే 18 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## ✝ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

ఏప్రిల్ 19 మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ యొక్క 5 నిమిషముల యూట్యూబ్ వర్తమానముల ద్వారా పంచుకొనబడిన సాక్ష్యములకు బట్టి

ఏప్రిల్ 20. మా ఉపసంపాదకులు మరియు వారి కుటుంబ సభ్యులకు బట్టి

ఏప్రిల్ 21. మా ప్రార్థన భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు, సువార్త భాగస్వాములు, మనవిచేసుకొను భాగస్వాములు మరియు వారి కుటుంబములు.

ఏప్రిల్ 22. మా సంఘములు, సండేస్కూల్, యూత్ పరిచర్య, మరియు వైద్యశాల పరిచర్యపైన దేవుని ఆశీర్వాదములకు బట్టి.

ఏప్రిల్ 23. మా బైబిల్ కోర్ (బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులు) మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సులపైన దేవుని నిరంతర ఆశీర్వాదములకు బట్టి

ఏప్రిల్ 24. అర్హత కలిగిన నూతన అభ్యర్థులకు మరియు సమర్పణ కలిగిన వారిని భర్తీచేయుటకు మమ్ములను బలపరచుటలో దేవుని నడిపింపుకు బట్టి.

ఏప్రిల్ 25. మా రాష్ట్ర కో-ఆర్డినేటర్లు మరియు వారి కుటుంబములపైన దేవుని ఆశీర్వాదముల కొరకు

ఏప్రిల్ 26. మా మిషన్ పనివారి కదలని సమర్పణకు బట్టి

ఏప్రిల్ 27. మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ ఛానెల్ అనేక భాషలు మాట్లాడు సువార్త విననివారిని చేరుటలో బలపరచబడయుండు దేవుని ఆశీర్వాదములకు బట్టి

ఏప్రిల్ 28. 2025-2026 ఆర్థిక సంవత్సరముకొరకు దేవుని ఆశీర్వాదములకు బట్టి

ఏప్రిల్ 29. మా సంఘ కార్యక్రమములన్నిటిలో ఆసక్తితో యౌవనులు పాలుపంపులు పొందునట్లు మేము వారిని ప్రేరేపించుచున్నాము వీటి విషయములో దేవుని ఆశీర్వాదములకు బట్టి

ఏప్రిల్ 30. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల విద్యార్థులు వారి 10వ తరగతి పరీక్షలను సఫలవంతముగా పూర్తిచేయుటకు వారిని బలపరచుటలో దేవుని ఆశీర్వాదములకు బట్టి.

మే 01. మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబమును సమస్త కీడులనుండి కాపాడుటలో దేవుని కాపుదలకుబట్టి

మే 02. మా సంస్థ ఉద్యోగస్థులు మరియు వారి కుటుంబములపైన దేవుని ఆశీర్వాదము మరియు కాపుదలకు బట్టి

మే 03. 2026 ఏప్రిల్ 10వ తేదిన నిర్వహించబడిన సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల సెల్బ్రేషన్ మీద దేవుని ఆశీర్వాదములకు బట్టి

## ✝ వీటి కొరకు ప్రార్థించుము.....

మే 04. మా ఉపసంపాదకులు మరియు వారి కుటుంబజనముల కొరకు

మే 05. మా సంస్థయొక్క ఉద్యోగస్థులందరిలో ఐక్యత మరియు ఏకమనస్సు ఉండులాగున

మే 06. 2026-2027 అకాడమిక్ సంవత్సరమునకుగాను మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాలలకు అర్హత కలిగిన విద్యార్థుల ప్రవేశము కొరకు.

మే 07. 2026-2027 అకాడమిక్ సంవత్సరమునకుగాను సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలలో నూతన విద్యార్థులు ప్రవేశించునట్లు

మే 08. మా పరిచర్యల ఆర్థిక అక్కరలను దేవుడు తీర్చునట్లు

మే 09. మా సువార్త ముద్రణాయంత్రము మరియు దానియొక్క అనుదిన కార్యక్రమములపైన దేవుని ఆశీర్వాదముల కొరకు

మే 10. అన్ని సంఘములు ఆత్మలను రక్షించునట్లు మరియు నిజమైన ఉజ్జీవమును అనుభవించునట్లు

మే 11. 2026 జూలై 04న నిర్వహించబడుచున్న మా నెహెమ్యా బైబిల్ కళాశాల గ్రాడ్యుయేషన్ కార్యక్రమము కొరకు

మే 12. మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబమును సమస్త కీడులనుండి నిరంతరము కాపాడుట కొరకు.

మే 13. పరిచర్యలకు మరియు మిషనరీలకు వ్యతిరేకముగా జరుగుచున్న అన్యాయపు పనులన్నియు పరిష్కరింపబడునట్లు.

మే 14. భూమిమీదయంతట వేడి వాతావరణ పరిస్థితులు నెలకొనియుండగా దేవుని కాపుదల కొరకు

మే 15. ఈ నూతన ఆర్థిక సంవత్సరమంతట దేవుని నడిపింపును బట్టి

మే 16. దేవునికి భయపడి ఆయనను ఘనపరచు నాయకులు దేశములు కలిగియుండునట్లు ఆయన ఆశీర్వదించునట్లు

మే 17. ఉత్తర భారతదేశములోని మా మిషనరీలు, దేవుని సేవకులు మరియు వారి కుటుంబముల మంచి ఆరోగ్యము కొరకు.

మే 18. ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ ఛానెల్ కొరకు నూతన సబ్‌స్క్రైబర్ల కొరకు.

4వ పేజీ తరువాయి భాగము

దేవుడు ఇంకను సంఘటనల వెనుక ఉన్నాడు.

నిశ్శబ్ద శనివారమున శిష్యులు బాధపడు-చుండగా, యేసు నిష్క్రియుడు కాదు. లేఖనము బయలుపరచునదేమనగా ఆయన:

భూమియొక్క క్రింది భాగములకు దిగెను (ఎఫెసీయులకు 4:9)

ఆయన ప్రధానులను అధికారులను నిరాయుధులనుగాచేసి (కొలొస్స... 2:15).

మరణముయొక్కయు పాతాళలోకము యొక్కయు తాళపుచెవులను తన స్వాధీనములో ఉంచుకొన్నాడు(ప్రకటన 1:18).

ప్రపంచము నిశ్శబ్దమును చూచినది.

పరలోకము విజయమును చూచినది!

దేవుడు నిశ్శబ్దముగా ఉన్నట్లు మీరు భావించవచ్చును అయితే విశ్రాంతి నిశ్చయముగా చెప్పబడినది, విజయవంతమైన మీ ఆదివారము కొరకు ఆయన మీ చీకటి శనివారదినములలో పనిచేయు-చున్నాడు. నా ప్రియమైన సహోదరులారా, సహోదరీ-మణులారా నిరుత్సాహపడకండి, నిశ్శబ్దము మరియు చీకటి అంటే దేవుడు ఏమి చేయులేదు అని అర్థము కాదు.

యోనా గొప్ప మత్స్యము కడుపులో మూడు చీకటి దినములను గడిపాడు. శిక్షగా వారు భావించారు, అయితే అవి సిద్ధపాటు పనులు- దేవుడు గొప్ప కార్యమునకు అతని హృదయమును తిరిగి రూపించు-చుండెను.

దానియేలు సింహముల గుహలో నిశ్శబ్ద రాత్రిని గడిపాడు. అయితే దేవుడు సింహముల నోళ్ళను మూయించుటలో తీరిక లేకుండ ఉండెను (దానియేలు 6:22). దేవుడు ప్రతి నోటిని, ప్రతి ప్రణాళికను, నీకు వ్యతిరేకముగా లేచుచున్న ప్రతి బాణమును ఆపు-చుండెను. ఆయన చీకటిలో పనిచేయుచుండెను.



దానియేలు సింహముల గుహలో నిశ్శబ్ద రాత్రిని గడిపెను.

## 3. ఆధారము లేకపోయినప్పటికీ విశ్వాసము ఉంచుటకు శనివారము మనకు బోధించుచున్నది!

ఆదివారము మీద విశ్వాసము అనునది సులభమైనది.

శనివారము మీద విశ్వాసము అనునది అప్పగించుకొనుట.

శనివారపు విశ్వాసము సెలవిచ్చునదేమనగా.

నేను ఇంకను దానిని చూడలేదు, అయితే దేవుడు నమ్మదగినవాడు.

నేను ఇంకను దానిని భావించలేదు, అయితే ఆయన వాగ్దానము నిలుస్తుంది.

అది ఇంకను నాకు అర్థము కాలేదు, అయితే ఆయన ఇంకను మంచివాడు.

అబ్రాహాము ఇస్సాకు కొరకు వేచియుండెను. దేవుడు కుమారునిని వాగ్దానము చేశాడు, అయితే నిశ్శబ్దముగా అనేక సంవత్సరములు గడిచిపోయాయి. రోమా 4:20 సెలవిచ్చునదేమనగా, ...అవిశ్వాసమువలన దేవుని వాగ్దానమును గురించి సందేహింపక.....శనివారపు కాలములు కదలని విశ్వాసమును నిర్మిస్తాయి. అబ్రాహాము కదలని విశ్వాసమును కలిగియుండుట సులువు అని మీరనుకొనుచున్నారా? అది అసాధ్యము. ప్రజలు ఈ విధముగా అడిగి ఉండవచ్చును, ఇది దేవుని వాగ్దానమని మీరు నిజముగా ఎరుగుదురా లేక మీ హృదయము ఆలోచనలా? ప్రతిరోజు అతడు శరీరమును చూస్తున్నాడు, అతని హృదయము మునిగిపోయి ఉండి ఉండవచ్చును, అయితే అతడు ఇంకను వాగ్దానము మీద నిలిచియున్నాడు.

మీరు చూచుదానిని బట్టి మీ విశ్వాసమును కదలనివ్వవద్దు. మీరు శారీరకముగా ఎండిపోయిన శరీరము చూచుదురు- అయితే దానిని ఆత్మసంబంధమైన కళ్ళతో చూడుము. వాగ్దానము చేసినవాడు దానిని నెరవేర్చుటకు సమర్థుడు. దీని కారణముచేతనే, అబ్రాహాము యొక్క శనివారము ప్రపంచ చరిత్రను మార్చిన ఆశ్చర్యకార్యమునందు ముగించబడెను.

ప్రియమైన స్నేహితులారా, మీకు ఆధారము అవసరములేదు. ఆయనయందు విశ్వాసముంచుము. ఆయనను గట్టిగా పట్టుకొనుము. ఆయన మీ శనివారమును ఆశ్చర్యముగా ముగిస్తాడు. మీ శనివారములు విశ్వాసమునందు వేరుపారునట్లు మిమ్ములను బలపరుస్తుంది.

## 4. శనివారము పునరుత్థానము కొరకు మనలను సిద్ధపరుస్తుంది!

మనలో అనేకులు తరచుగా మరచిపోయేది ఏమనగా శనివారము అనునది ఆదివారము ప్రత్యక్షపరచబడబోవు గొప్ప ఆశ్చర్యకార్యము కొరకు సిద్ధపరచు దినము. ఆదివారము చాలా త్వరగా వచ్చినట్లయితే, ఎదురుచూడటము వలన వచ్చు రూపాంతరమును మనము తప్పిపోతాము. శనివారము మనలను మార్చుటము మాత్రమే కాదు, అది మనలను లోతులలోనికి నడిపిస్తుంది, బలపరుస్తుంది మరియు మన ఉద్దేశములను పవిత్రపరుస్తుంది.

దావీదు 17 సంవత్సరముల వయస్సులోనే రాజుగా అభిషేకించబడ్డాడు.

తరువాయి భాగము 9వ పేజీలో

NEHEMIAH BIBLE COLLEGES,
Rush for admission!
Chepauk & Santhoshapuram, Velachery Chennai.
Diploma in Theology &
Bachelor of Theology
Medium : Tamil (Part Time)
Hindi (Residential) (Sponsorship Available)
Qualification : 10th Standard & above
Recognised by International Christian Leaders & Senior Pastors for the past 56 years
Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

## ప్రధాన కార్యాలయములోని మా పరిచర్యల కొరకు దయచేసి ప్రార్థించుము

| | | |
|---|---|---|
| 1. ప్రార్థన కార్యక్రమము | - | 24 గంటలు |
| 2. బైబిల్ కోర్- బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులు | - | ఇంగ్లీషు, తమిళ్ మరియు హింది |
| 3. ప్రతిధ్వనించు పిలుపు | - | మాస పత్రికలు |
| ఇంగ్లీషు, తమిళ్, మళయాళమ్, తెలుగు, హింది, కన్నడ, మరాఠి, గుజరాతి, బెంగాలి, ఒడియా, నేపాలి, అస్సామీస్, పంజాబి, ఉర్దు, సిన్హళ మరియు ఆఫ్రికన్ | | |
| 4. నెహెమ్యా బైబిల్ కళాశాలలు ( మూడు కేంద్రాలు) ( సాయంకాల మరియు రెసిడెన్షియల్) | | |
| 5. వేదాంత కరస్పాండెన్స్ కోర్సులు | - | ఇంగ్లీషు మరియు తమిళము |
| 6. శాఖ సంఘములు | : | సంతోషపురము, బాలాజీనగర్ మరియు వేలచెరి |
| 7. సువార్త భాగస్వాములు (పాస్టర్ల నెట్‌వర్క్) | | |
| 8. శిక్షణ కార్యక్రమములు | | |
| 9. క్రూసేడులు | | |
| 10. సాహిత్యమును పంచుట మరియు దానిని కొనసాగించుట | | |
| 11. సువార్త ముద్రణా యంత్రము | - | ప్రచురణలు |
| 12. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల | - | గ్రామ అంత్య ఉన్నత పాఠశాల |
| 13. సండేస్కూల్స్ (సేవక) | : | ఆదివారము ఉదయము 10 : 30 గంటలకు |
| (వేలచెరి, బాలాజీనగర్ మరియు సంతోషపురము) | : | ఆదివారము మధ్యాహ్నము 3 : 00 గంటలకు |
| 14. తెల్లవారుజామున కార్యక్రమము | : | ఆదివారము ఉదయము 5 : 30 గంటలకు |
| 15. ప్రారంభ ప్రార్థన | : | ఆదివారము ఉదయము 8 గంటలకు |
| 16. తమిళ్ కార్యక్రమము | : | ఆదివారము ఉదయము 8 : 30 గంటలకు |
| 17. యౌవనుల మీటింగ్ | : | ఆదివారము ఉదయము 11 గంటలకు |
| 18 సహవాస భోజనము | : | ఆదివారము మధ్యాహ్నము 1 గంటకు |
| 19. తెలుగు కార్యక్రమము | : | ఆదివారము సాయంకాలము 4 గంటలకు |
| 20. హింది కార్యక్రమము | : | ఆదివారము సాయంకాలము 5 గంటలకు |
| 21. తమిళ్ మరియు ఇంగ్లీషు కార్యక్రమము | : | ఆదివారము సాయంకాలము 6 గంటలకు |
| 22. అభిప్రాయ సమయము | : | ఆదివారము రాత్రి 7 : 30 గంటలకు |
| 23. స్త్రీల ప్రార్థన | : | బుధవారము సాయంకాలము 5:30 గంటలకు |
| 24. హింది ప్రార్థన | : | బుధవారము సాయంకాలము 7 గంటలకు |
| 25. పురుషుల ప్రార్థన | : | శుక్రవారము సాయంకాలము 7 గంటలకు |
| 26. శిష్యత్వపు సమావేశము | : | శనివారము సాయంకాలము 6 గంటలకు |
| 27. గృహ కూడికలు | : | మంగళ మరియు గురువారము సాయంకాలము 6:30 గం. |
| 28. ప్రత్యేక ప్రభువు బల్ల | : | ప్రతి నెలలో మొదటి ఆదివారము ఉదయము 6 గం. |
| 29. పరిచారకుల పునఃసమీక్ష సమావేశము | : | మొదటి శనివారము సాయంకాలము 6:00 గంటలకు |
| 30. తలిదండ్రుల ప్రార్థన | : | మొదటి ఆదివారము సాయంకాలము 4 గంటలకు |
| 31. రాత్రి ప్రార్థన | : | రెండవ శుక్రవారము రాత్రి 9:30 గంటలకు |
| 32. ఉపవాస ప్రార్థన | : | మూడవ శనివారము ఉదయము 9:30 గంటలకు |
| 33. ప్రభువు బల్ల | : | రెండవ ఆదివారపు కార్యక్రమములు |
| 34. యౌవనుల మరియు పిల్లల ప్రార్థన | : | ప్రతిరోజు రాత్రి 10 గంటలకు |
| 35. ఉద్యోగస్థుల ధ్యానము | : | ప్రతిరోజు ఉదయము 9 గంటలకు |
| 36. కార్యాలయము | : | ఉదయము 9 నుండి రాత్రి 9 వరకు (ఆదివారములు తప్ప) |

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్ కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద మేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హింది-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే బైబిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్మును ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
**Echo of His Call,** Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాధ పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. "ECHO OF HIS CALL EDUCATIONAL TRUST" అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| **Account Name** | : | **ECHO OF HIS CALL EDUCATIONAL TRUST** |
| **Account Number** | : | **1023 2923 805** |
| **Bank Name** | : | **STATE BANK OF INDIA** |
| **Branch** | : | **TRIPLICANE, CHENNAI - 600 005** |
| **IFSC Code** | : | **SBIN 0000249** |
| **SWIFT Code** | : | **SBI NIN BB 455** |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

## చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## దేవుడు తన పిలుపునకు మనము నమ్మకముగా ఉండాలని కోరుకుంటున్నాడు!

మన ప్రభువైన యేసుక్రీస్తు అను తన కుమారుని సహవాసమునకు మిమ్మును పిలిచిన దేవుడు నమ్మదగినవాడు (1 కొరింథీ...1:9).



1969వ సంవత్సరములో, నేను ప్రభువైన యేసుక్రీస్తును నా స్వంత రక్షకునిగా అంగీకరించినప్పుడు, నేను పాస్టర్. యస్ దేవదాసన్ (ద హెరాల్డ్ ఆఫ్ హిజ్ కమింగ్ పత్రిక యొక్క సంపాదకుడు) పరిచర్యలో ప్రవేశించాను అతడు ప్రభువును సేవించుటకు నాకు ఆత్మసంబంధమైన శిక్షణను ఇచ్చాడు, మరియు నేను మూడు సంవత్సరములు అతని క్రింద పరిచర్య చేశాను.

ఒకరోజు రాత్రి, దీర్ఘకాలము మేము ప్రార్థించుచుండగా, భవిష్యత్తులో ప్రపంచము ఏ విధముగా ఉంటుందో మరియు నా ద్వారా దేనిని చేయుటకు ప్రభువు ఉద్దేశించాడో ఆకస్మాత్తుగా మాట్లాడుటకు ప్రారంభము చేశాడు. అతడు గొప్ప మరియు ఆశ్చర్యపోయే విషయాలను మాట్లాడాడు- ఆ సమయములో ఆ విషయములను నేను ఊహించలేక పోయాను. అతడు ప్రవచించిన విధముగా నేను ఒకరోజు బాధ్యతగా తీసుకొనబోవు గొప్ప పరిచర్యలను నెరవేర్చుటకు  నాకు విద్యాపరమైన అర్హతలు లేకుండ, ఆర్థిక వనరులు లేకుండ మరియు మానసికశక్తి లేకుండ ఉండెను.

నేను నా బలహీనతలను అతనికి వివరించి అతనితో, పాస్టర్, ప్రభువు సేవకులలో అల్పుడనుగా నేను నిలిచియుండే నాకు అదే చాలునని చెప్పాను.

అతడు నాతో, సాధారణమైన వ్యక్తిని ఉన్నత స్థానములకు లేవనెత్తుటానికి రెండు విషయములు అవసరమైయున్నాయి:

(ఎ) విశ్వాసము

(బి) మంచి మనస్సాక్షి



తిమోతికి వ్రాసిన మొదటి పత్రిక 1వ అధ్యాయము 19వ వచనము ప్రకారము. నీ స్వంత కన్నులను జాగ్రత్తగా నీవు కాపాడుకొనునట్లు ఈ రెండింటి విషయమై జాగ్రత్త తీసుకొన్నట్లయితే, నీవు నిశ్చయముగా ప్రతి ఆత్మసంబంధమైన ప్రయోజనమును పొందుకొందువు, నేను ఇప్పుడే ప్రస్తావించాను.

ప్రభువు సహాయముచేత, ఈ రెండు లక్షణములను ఇన్ని సంవత్సరములు కలిగియుండుటకు నేను నా శక్తి కొలది ప్రయత్నము చేశాను.


ఈ ఆర్టికల్ వ్రాయుటకు ప్రారంభించుటకు ముందు, ప్రభువు నాతో మాట్లాడాడు. అతని రహస్యపు మాటలు నేను వినినప్పుడు మాటలు లేనివాడినిగా మరియు చాలా శ్రద్ధతో నేను ఉంటిని. అతడు నాతో:

నా ప్రియమైన కుమారుడా, నీవు నిలువబడి ఉన్న ఈ భవనము గురించి కాసేపు ఆగి ఆలోచించుము. ఏ విధముగా దానిని నీవు పొందుకున్నావు? ఇక్కడ జరుగుచున్న పరిచర్యలను గురించి ఆలోచించుము గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానముతో ఉన్న ముద్రణాయంత్రమును చూడుము. మొదటి అంతస్తులో 24 గంటలు ప్రార్థనలు జరుగు సంఘము గురించి నీవు ఆలోచించావా? నెహెమ్యా బైబిల్ కళాశాల పరిచర్యలను మరియు అక్కడ చదువుకొనుచున్న అమ్మాయిల మధ్య జరుగుచున్న పనిని గురించి ఆలోచించావా? రెండవ అంతస్తులో ఉన్న ప్రతిధ్వనించు పిలుపు పరిపాలన కార్యాలయ భవనము గురించి ఆలోచించావా?

నీ సహజ సామర్థ్యమును మించి ఆశ్చర్యకార్యములు చేయుటలో నీకు సహాయము చేయుటకు నేను నీకు అనేకమంది అపొస్తులను మరియు యెహోషువాలను ఇచ్చాను-నీకన్న నైపుణ్యత కలిగినవారు మరియు జ్ఞానము కలిగినవారు - ప్రతి సమయమందు నీకు సహాయము చేయుటకు. నీవు ఈ ఆశీర్వాదములను మరచిపోయినప్పటికి, నేను జ్ఞాపకము ఉంచుకున్నాను. నేను మొదటిసారి నిన్ను పిలిచినప్పుడు నీవు ఏ విధముగా ఉంటివి? నీవు ఇప్పుడు ఏ విధముగా ఉన్నావు? నేను మీ పరిచర్యలను ఇంకా అధికముగా విస్తరింపజేసెదను. నా సేవకుడైన పాస్టర్ యస్. దేవదాసన్ నీకు బోధించిన ప్రకారము, విశ్వాసమందు మరియు మంచి మనస్సాక్షియందు స్థిరముగా ఉండుము. కఠినమైన మరియు కష్టమైన మార్గముల ద్వారా వెళుచున్నప్పుడు నిరుత్సాహపడవద్దు. నేను నిన్ను పిలువలేదా? నేను నా నోటితో ఏమైతే పలికానో, నేను నా స్వంత చేతులతో వాటిని నెరవేర్చుదును. ధైర్యముగా ఉండుము మరియు అలసిపోవద్దు.

కొన్నిసార్లు ప్రభువు నా ద్వారా నెరవేర్చు ఆశ్చర్యకరమైన మరియు గొప్ప సంగతులను పూర్తిగా గ్రహించుటలో నేను అసమర్థుడనుగా ఉన్నాను.

ప్రియమైన సహోదర మరియు సహోదరీమణులారా, దేవుడు మీపైన ఉంచిన నాయకులకు లోబడియుండుము. లోకమర్యా-దను అనుసరించి నడుచుకొనవద్దు. దైవభక్తిగల నాయకత్వము క్రింద దీనునిగా నిలిచియుండుము, మరియు మీ విశ్వాసమును మరియు మంచి మనస్సాక్షిని భద్రముగా ఉంచుకొనుము. దేవుని యెదుట మీరు నిజముగా నిలువబడునట్లయితే, ఆయన నీ ద్వారా గొప్ప కార్యములను చేయును. నిన్ను బలముగా వాడుకొనుటలో దేవుని ఎవరు ఆటంకపరచలేరు.



దేవునికే సమస్త మహిమ మరియు ఘనత కలుగును గాక.

************

6వ పేజీ తరువాయి భాగము

1 సమూయేలు 16, అయితే అతను ముప్పది సంవత్సరముల వయస్సులో నిజముగా రాజు అయ్యాడు, ఇది 2వ సమూయేలు 5:4వ వచనము ప్రకారముగా.

దావీదు ముప్పదియేండ్లవాడై యేల నారంభించి నలువది సంవత్సరములు పరిపాలన చేసెను.

ఇవి దీర్ఘ సంవత్సరాల తరబడి ఓపికగా భరించిన సంవత్సరములు. ఇశ్రాయేలు గొప్ప రాజుగా అతనిని సిద్ధము చేయుటానికి సిద్ధపరచు సంవత్సరాలు. రాజైన దావీదు నెరవేర్చిన కార్యములు అసాధారణమైనవి, అతడు నెరవేర్చిన విధముగా మరి ఏ ఇతర రాజు నెరవేర్చలేదు. ఆ ఎదురుచూచు సమయము అతనికి దీనత్వమును నేర్పించినది-అతనికి వ్యతిరేకముగా ప్రణాళికలు చేసిన వారిని క్షమించుట. అది అతనికి ధైర్యమును నేర్పించినది- కదలని ధైర్యముతో అతని జీవితములో గొప్ప శత్రువులను ఎదుర్కొనుటకు. అది అతని ప్రవర్తనను మార్చినది-అన్నిటికీ పైగా పరిశుద్ధాత్ముని సన్నిధి అతని గొప్ప ధనసిధిగా అతడు నేర్చుకున్నాడు.

నీ సన్నిధిలోనుండి నన్ను త్రోసివేయకుము నీ పరిశుద్ధాత్మను నా యొద్దనుండి తీసివేయకుము. కీర్తన 51:11.

నీ ఆవరణములో ఒక దినము గడుపుట వెయ్యి దినములకంటె శ్రేష్ఠము. భక్తిహీనుల గుడారములలో నివసించుటకంటె నా దేవుని మందిర ద్వారము-నొద్ద నుండుట నాకిష్టము. కీర్తనలు 84:10.

ఏదో ఒకదాని కొరకు నీవు ఈ రోజు వేచి-యున్నావా? అట్లయితే దీనిని ఎరుగుము. దేవుడు గొప్ప విషయాల కొరకు నిన్ను సిద్ధపరచుచున్నాడు.

బలవంతుడవుగా ఉండుము. ధైర్యము తెచ్చుకొనుము. నిలిచియుండుము!

## 5. మీ శనివారము నిరంతరము నిలిచియుండదు!

దేవుడు తన శక్తివంతమైన ఆదివారమును అనగా పునరుత్థానమును వాగ్దానము చేశాడు కాబట్టి మీ చీకటి శనివారములు నిరంతరము నిలువవు.

శనివారపు నిశ్శబ్దము తాత్కాలికము.
శనివారపు బాధ తాత్కాలికము.
శనివారపు తికమక తాత్కాలికము.



ఈ దేవాలయమును పడగొట్టుడు, మూడురోజులలో నేను దానిని తిరిగి కట్టుదును.

యేసుక్రీస్తువారు ఇప్పటికే ప్రకటించారు... ఈ దేవాలయమును పడగొట్టుడి, మూడు దినములలో దాని లేపుదును. యోహాను 2:19.

నీ మార్గమునకు అడ్డముగా ఉన్న భారమైన రాయి ప్రక్కను దొర్లును. మీ శనివారముల ద్వారా వెలుగు ప్రకాశించును. వాగ్దానము నెరవేరుతుంది, మరియు మీరు సమాధినుండి బయటకు నడుస్తారు. శనివారము ఉన్నట్లయితే, ఖచ్చితముగా ఆదివారము ఉంటుంది.

నాకు లాజరు జ్ఞాపకమునకు వస్తాడు. అతడు నాలుగు రోజులు సమాధిలో ఉన్నాడు-నాలుగు దీర్ఘకాల నిశ్శబ్దపు దినాలు, ఎదురుచూడటము, మరియు సంపూర్ణముగా నిస్సహాయస్థితి. సమస్తము సమాప్తమైనట్లుగా కనిపించినది. అయితే యేసుక్రీస్తు లోనికి ప్రవేశించినప్పుడు, సమస్తము మార్పు చెందినది.

... యేసు చెప్పెను, నీవు నమ్మినయెడల దేవుని మహిమ చూతువని నేను నీతో చెప్పలేదా? యోహాను 11:40.

ప్రియమైన స్నేహితులారా, నేను ఆ చీకటి శనివారములలో అనేకమైన వాటి ద్వారా నడిచాను. నేను ఏమి మాట్లాడుచున్నానో నేను ఎరుగుదును. అది ఎంతటి భయమును మరియు హృదయమును బ్రద్దలు చేసే పరిస్థితులో నేను ఎరుగుదును. నేను ఆ సమయములలో దాదాపుగా విడిచిపెట్టాను-యేసుక్రీస్తు జోక్యము చేసుకొని నా పుల్‌స్టాప్‌ను కామాగా మార్చే వరకు. ఆయన దీనిని నాకొరకు చేసినట్లయితే, అదే విధముగా నీకు కూడ దానిని చేయును. మీ అవమాన, ఒంటరి మరియు బాధ అను మొదలగువాటితో కూడిన జీవితము ముగించబడుతుంది. మీ శనివారము మీ కథ ముగింపుకాదు.

మన జీవితములకు అర్థమును మరియు ఉద్దేశమును ఇచ్చుటకు యేసుక్రీస్తు ఈ లోకములోనికి వచ్చాడు. పాపములో లేక ఒంటరిలో జీవించుటకు ఆయన ఎప్పుడు ఉద్దేశించలేదు. మనకు బదులుగా సిలువపైన ఆయన వచ్చి మరణించాడు కావున మనము విజయవంతమైన జీవితమును జీవించగలము. మనము ఎంతమాత్రము దాసులము కాదు- మనము జయించువారము.

మీరు శనివారపు సమయములో ఏమున్నను మీరు కనుగొనినట్లయితే- ఎదురుచూడటము, ఆశ్చర్య-పోవుట, గాయపరచుట- ధైర్యము తెచ్చుకొనుము. శనివారపు నిశ్శబ్దమును ఆదివారపు విజయములోనికి మార్చిన దేవుడు మీ జీవితములో ప్రస్తుతము కార్యము చేయుచున్నాడు.

శనివారపు నిశ్శబ్దము అనేది పునరుత్థానపు ఆదివారపు విజయమంత శక్తివంతమైనది. ఆయన-యందు నిలిచియుండి ఆయన వాగ్దానములను హత్తు-కొనుము. మీ ఆదివారము దాని మార్గములో ఉన్నది అయితే మీ నిశ్శబ్దపు శనివారములను తక్కువగా అంచనా వేయవద్దు. యేసుక్రీస్తుయందు విశ్వాసముంచుము. ఆయన మాత్రమే మీ నిశ్శబ్దపు శనివారములను విజయముతో కూడిన ఆదివారములుగా మార్చగలడు. ఆయన రాబోవు రాజు.

దేవుడు నిశ్శబ్దముగా ఉండవచ్చును, అయితే ఆయన ఎన్నటికిని నిశ్శబ్దముగా ఉండువాడు కాదు.

ఆయన దాచబడినవాడుగా ఉండవచ్చును, అయితే ఆయన ఎన్నటికిని లేనివాడుగా ఉండడు.

ఆయన నిశ్శబ్దముగా ఉండవచ్చును, అయితే ఆయన ఎప్పటికిని నమ్మకముగా ఉంటాడు.

*************

### దయచేసి శ్రద్ధతో చదవండి

చెన్నైలోని బాలార్ కల్వి నిలయము దగ్గర 2026 జూలై 04వ తేదిన (శనివారము) నిర్వహించబోవుచున్న మా సౌహమ్మా బైబిల్ కళాశాల గ్రాడ్యుయేషన్ కార్యక్రమమునకు మాతో కలసి దయతో ప్రవేశించండి.

**Special Guest :**
**REV. DR. S.J. KINGSLEY,**
**(COO, JESUS CALLS)**

2026 జూన్ 01వ తేదిన ప్రారంభము కాబోయే 2026-2027 వచ్చే అకాడమిక్ సంవత్సరమునకుగాను మా కళాశాలకు సమర్పణ కలిగిన విద్యార్థులను పంపించవలయునని మేము విన్నపములను చేసుకొనుచున్నాము. - ప్రిన్సిపాల్

"Egmore RMS Patrika Channel" RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## OUR BANK DETAILS:

*1. Bank : State Bank of India*

| | |
|---|---|
| Branch | : Triplicane, Chennai-5 |
| Name | : S. Sam Selva Raj |
| A/C No. | : 1023 2934 679 |
| IFSC | : SBIN 00 00 249 |
| SWIFT CODE | : SBI NIN BB 455 |

*2. Bank : ICICI Bank*

| | |
|---|---|
| Branch | : Anna Salai, Chennai-6 |
| Name | : Echo of His Call |
| A/C No. | : 6038 0502 2319 |
| IFSC | : ICIC 000 6038 |

*3. Bank : State Bank of India*

(This Account is for Tax Exemption for Indians only )

| | |
|---|---|
| Branch | : Triplicane, Chennai-5 |
| Name | : Echo of His Call Educational Trust |
| A/C No. | : 1023 2923 805 |
| IFSC | : SBIN 00 00 249 |

## OUR QR CODE:

ECHO OF HIS CALL

Scan to pay with any UPI app

Google Pay: 98410 71858
PayPal : SAM SELVA RAJ

*****

E.mail : sam@echoofhiscall.org

## ప్రతిధ్వనించు పిలుపు

16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ అంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-** **జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA

PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in

Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.org

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/24-26
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS Patrika Channel"
on 6th APRIL , 2026

If un-delivered please return to:

**ECHO OF HIS CALL (TELUGU)**

P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**